ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం 23, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# దొంగలు దొంగలు కలిసి దాన్యాన్ని దోసుకున్న సిబ్బంది

వేములవాడ,జూన్,22:ప్రజాజ్యోతి. నకిలీ ట్రక్ చిట్టీలు సృష్టించి ప్రభుత్వ ధాన్యాన్ని మళ్లించి రూ.91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం.

రూ.91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్.

రూ.14.16 లక్షల నగదు స్వాధీనం -- రూ.46.21 లక్షలు బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్.

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు






## డ్రగ్స్ రహిత సమాజం దిశగా

# కరీంనగర్ పోలీసుల అడుగులు

కరీంనగర్ క్రైం,జూన్ 22,ప్రజాజ్యోతి: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు.సీపీ కార్యాలయంలో అవగాహన పోస్టర్లను విడుదల చేసి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వారం రోజుల పాటు పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సులు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ,డ్రగ్-ఫ్రీ క్యాంపస్ డిక్లరేషన్ కార్యక్రమాలు, కమ్యూనిటీ విజిలెన్స్ కమిటీల ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ప్రజలు

## మొక్కలునాటిపర్యావరణాన్ని కాపాడుకుందాం



### – వికృర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

వేములవాడ,జూన్,22:ప్రజాజ్యోతి. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో 5వ తరగతి చదువుతున్న హప్సిబా రెచల్ జన్మదిన సందర్భంగా చిన్నారి చే మొక్కను నాటించి సంరక్షణ బాధ్యతను అప్పగించడమైనది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ప్రతి శుభకార్యానికి ప్రతి ఒక్కరు తమ వంతుగా రెండు మొక్కలు విధిగా నాటే సామాజిక బాధ్యతను చేపట్టాలని, స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని, భూమండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, పర్యావరణ సమతుల్యత

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

### – హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

### – జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



తంగళ్ళపల్లి,జూన్ -22 (ప్రజా జ్యోతి) మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం

### – ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




తిమ్మాపూర్ జూన్ 22 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఓ,సూపర్ వైజర్లకు నిర్వహించి అవగాహన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఎంతో అవసరమని అన్నారు.ఓటర్ల

# 91 లక్షల ధాన్యం స్కాం కాదు – కోట్ల రూపాయల కుంభకోణం

### – టీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 22 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరుగాలం శ్రమించి పండించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెళ్లి రైతులు అమ్మిన వరి ధాన్యంలో భారీ స్కాం 5 నుండి 6 కోట్ల కుంభకోణం జరిగిందని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారని, ఈ కుంభకోణంలో పెద్దపెద్ద రాజకీయ నాయకులు సంబంధిత అధికారులు ఉన్నారని వారందరిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జిల్లా ఇంచార్జ్ మజీద్ ఉన్నతాధికారులను కోరారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ మాట్లాడుతూ ధాన్యం అక్రమ రవాణా చేసిన వారిని పోలీస్ శాఖ గుర్తించి 6గురిని అరెస్టు చేసి 14.16 లక్షల నగదు స్వాధీనం చేసుకుని, 46.21 లక్షలు బ్యాంకులలో ఉండగా వాటిని సీజ్ చేయడం పోలీస్ శాఖ పనితీరును అభినందించాల్సిందే అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు తీసుకెళ్లగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని తూకం వేసి రైతుల వివరాలు ధృవీకరించడం జరుగుతుందన్నారు. ట్రాక్ షీట్ జారీ చేసి ధాన్యాన్ని గోదాంలకు రవాణా చేయగా, గోదాంలో ధాన్యాన్ని దిగింపు చేసిన అనంతరం నమోదు చేయడం జరుగుతుందని అట్టి దాన్యం ఆన్లైన్ అప్డేట్ అవుతుందన్నారు. అనంతరం రైతులకు డబ్బులు బ్యాంకుల ద్వారా చెల్లింపు జరుగుతుందని, ఏ ఒక్క ప్రక్రియ కాకున్న రైతులకు చెల్లింపులు జరగవు అన్నారు. అలాంటి పకడ్బందీ ప్రక్రియ ఉండగా ఇంత పెద్ద భార్య ధాన్యం కుంభకోణం జరగడం దారుణమని



ఈ కుంభకోణంతో రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ అధినేత కవితక్క ముఖ్యమంత్రి కావడం ఖాయమని, పాంచ జన్యశీ పథకాలతో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి– ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి కవితక్క కంకణం కట్టుకోవడం జరిగిందన్నారు. కవితక్క ముఖ్యమంత్రి కాగానే రైతుల సమస్యలు పరిష్కరించడం కోసం అన్ని కార్యాలయాలలో ప్రత్యేక గది ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించి సమస్యలు వెంటనే పరిష్కరించి రైతులకు అండగా ఉంటానని కవితక్క హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు ఇంకా చాలామంది ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందని వివిధ పత్రికలలో కూడా రావడం జరిగిందన్నారు. కుంభకోణంలో ఎవ్వరు ఉన్న వారిని గుర్తించి ఉన్నతాధికారులు శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కదిరే భాస్కర్, సయ్యద్ జావిద్, ఓర్సు అశోక్, బైరి రాజేష్, సయ్యద్ మౌలా, వేములవాడ నాయకులు తోట కనకయ్య, అంతర్పుల బాబు, వీర్నపల్లి మండల నాయకులు బండి శ్రీహరి, మండేపల్లి రవి పాల్గొన్నారు.

# రైతువేదికలో విత్తన మేళ

**ఇల్లంతకుంట జూన్ 22 (ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రైతుసోదరులు మంగళవారం నుండి రైతువేదికలో విత్తన మేళ నిర్వహిస్తున్నందువలన మండలంలోని ఆసక్తిగల రైతులు ఇల్లంతకుంట రైతు వేదికకి వచ్చి విత్తనాలు కొనుగోలు చేయగలరనీ వ్యవసాయాధికారి సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు అలాగే కొనుగోలు చేసిన విత్తనాల రిసిప్ట్ కూడా భద్రపరచుకోగలరనీ ఇట్టి రిసిప్టను కొనుగోలు అయ్యేవరకు భద్రపరచుకోవాలనీ గవర్నమెంట్ ప్రకటించిన ఏడు రకాల సన్న వరి విత్తనాలకి మాత్రమే బోనస్ ఇవ్వబడుననీ ఈ విత్తనాలతో పాటు, పత్తి, కంది కూరగాయ విత్తనాలు కూడా అందుబాటులో ఉంటాయి కావున రైతులు విత్తన మేళాను వినియెగించు కోగలరు అని తెలిపారు

# విద్యార్థులు యువత డ్రగ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలి ఎస్ ఐ అశోక



**ఇల్లంతకుంట జూన్ 22(ప్రజజ్యోతి)** విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. సోమవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహింఖంపేటగ్రామంలో ఆదర్శ పాఠశాలలో నా కోటింగ్ డ్రగ్స్ నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎక్కువగా 16 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు, యువత ఈ డ్రగ్స్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను డ్రగ్స్ కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా చుట్టుపక్కల డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం వస్తే 1908కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మెయిల్ ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని, అలా ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అయన తెలియజేశారు. డ్రగ్స్ నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రహీంఖాన్పేట్ గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు, ప్రిన్సిపల్ గంగాధర్ ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### – రైతుల కోసం మాట ఇచ్చి నిలబడ్డ సీఎం రేవంత్ రెడ్డి:
### – ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్, జూన్ 22 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్: రైతుల కోసం నిరంతరం పని చేస్తూ, రైతును రాజుగా నిలబెట్టే ప్రభుత్వం దేశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే రైతులకు రూ. 1 లక్ష కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి చూపించిన నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారిపై ఒత్తిళ్లు తెచ్చిన వారు నేడు రైతుల గురించి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందించడంతో పాటు, లాభదాయకమైన పంటల సాగుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సబ్సిడీలు కల్పిస్తోందని తెలిపారు. రైతు బాంధవుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుడు రంజాన్ నరేష్, గోపాలపల్లి ఉపసర్పంచ్ వేణు, సీనియర్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిడిదొడ్డి మామిండ్ల ఆంజనేయులు, భాను, బండారి సాయి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,జూన్,22:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో జగిత్యాల జిల్లా గుండ్లపల్లి చెందిన దేశవేని దివ్య అనారోగ్యంతో అత్యవసరచికిత్స అవసరమైన విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి మూడు లక్షలు రూపాయల విలువ గల ఎల్ ఓసీ వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు



# సర్పంచి జీతం సర్కారు బడికి....

### – గొల్లపల్లి సర్పంచ్ రమేష్ గౌడ్, వితరణ



**ఎల్లారెడ్డిపేట జూన్ 22( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన కొండ రమేష్ గౌడ్ తన ఆరు నెలల జీతాన్ని గ్రామంలో పుట్టి పెరిగిన గ్రామపంచాయతీకి ఎన్నికై గ్రామానికి ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహాయంగా ఆరు నెల జీతాన్ని అందివ్వడానికి ముందుకు వచ్చారు. గ్రామస్తులు సర్పంచ్ నిర్ణయాన్ని పలువురు అభినందించారు.

## కప్పతల్లి ఆట ఆడిన ఎల్లారెడ్డిపేట రైతులు



**ఎల్లారెడ్డిపేట జూన్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో శివుడిని ప్రత్యేక పూజలు చేసి సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని ఈశ్వరుని ప్రార్థిస్తూ ఆలయ అర్చకులు పంతులు శ్రీ రాచర్ల హనుమాన్లు పంతులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఉన్న వాడవాడల ఇంటింటికి తిరిగి కప్పతల్లి ఆట ఆటల ఆడుతూ పాటలు పాడుతూ వర్షాలు కురవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ తిరుపతి



**వీణవంక , జూన్ 22 ( ప్రజాజ్యోతి )** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ పాఠశాల మరియు ఘన్ముక్ల టీజీ మోడల్ స్కూల్‌లలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై వివరించారు. మాదక ద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి లింగంపల్లి సర్పంచ్ ప్రభుత్వ కళాశాలకు ప్రింటర్ వితరణ




**ఎల్లారెడ్డిపేట జూన్ 22 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో బండ లింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సా గౌడ్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలకు తనవంతుగా సహాయంగా 15000 రూపాయల విలువగల కంప్యూటర్ ప్రింటర్ను కాలేజీకి అందజేశారు. కళాశాల ప్రధానాచార్యులు, లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# ధాన్యం బకాయిలు, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**– రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ప్రభుత్వం విఫలం: సీపీఎం**

**– వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని ఆందోళన**

**ఇల్లందకుంట, జూన్ 22 (ప్రజా జ్యోతి):** రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన బకాయిలు, రైతు భరోసా నిధులను సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఈ సమయంలో రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం అందకపోవడంతో వ్యవసాయ పనులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే ధాన్యం విక్రయించిన వేలాది మంది రైతులు తమకు రావాల్సిన చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. మరోవైపు రైతు భరోసా నిధులు కూడా ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయని, రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయం పూర్తిగా వర్షాలపై ఆధారపడి ఉండే ఈ సమయంలో రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయం అందకపోవడం ఆందోళనకరమన్నారు.



ఇప్పటికే పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేటు అప్పులు చేయాల్సి వస్తోందని, ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు ఆలస్యమవడం వల్ల అప్పుల భారం మరింత పెరుగుతోందని చెప్పారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన ఆయన, ధాన్యం బకాయిలు మరియు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అవసరమైన నిధులు అందకపోతే సాగు పనులు ఎలా ముందుకు సాగుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని చెల్లింపులను విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. -- చెల్పూరి రాము, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి, ఇల్లందకుంట.

# మొక్కలునాటిపర్యావరణాన్ని కాపాడుకుందాం

**– విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**



**వేములవాడ,జూన్,22:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో 5వ తరగతి చదువుతున్న హప్సిబా రెచల్ జన్మదిన సందర్భంగా చిన్నారి చే మొక్కను నాటించి సంరక్షణ బాధ్యతను అప్పగించడమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ప్రతి శుభకార్యానికి ప్రతి ఒక్కరు తమ వంతుగా రెండు మొక్కలు విధిగా నాటే సామాజిక బాధ్యతను చేపట్టాలని, స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని, భూమండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి స్వచ్ఛమైన గాలిని పొందడానికి మొక్కలు నాటడం అత్యంత ఆవశ్యకమని, మొక్కలు నాటడం అనేది కేవలం ఒక కార్యక్రమంలో కాకుండా దైనందిన జీవితంలో భాగం కావాలని, ప్రాథమిక పాఠశాల దశలోనే పిల్లలకు మొక్కల పెంపకం పై అవగాహన మరింత పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, ఇంట్లో లేదా పరిసరాలలో సులభంగా పెరిగే నీడనిచ్చే చెట్లు, పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలను ఎంచుకోవడం మంచిదని, అటవీశాఖ లేదా స్థానిక నర్సింలు ద్వారా అవసరమైన మొక్కలను సులభంగా పొందవచ్చునని, మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

**– కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్**

**సుల్తానాబాద్, జూన్ 22: (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ అన్నారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో, మునిసిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, కమిషనర్ రమేష్ ఆదేశాల మేరకు వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వార్డులో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్ మీటర్ల కనెక్షన్లు, తాగునీటి అవసరాల కోసం నల్లా కనెక్షన్ల ఏర్పాటును పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గతంలో అభి వృద్ధికి నోచుకోని ప్రాంతాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. . ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ కిషోర్ కు స్థానికులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం

## – ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**తిమ్మాపూర్ జూన్ 22 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఓ,సూపర్ వైజర్లకు నిర్వహించిన అవగాహన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఎంతో అవసరమని అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చేసుకోవడం ఎంత ముఖ్యమో, జాబితాలోని అర్హులైన వారి పేర్లు తొలగింపునకు గురి కాకుండా చూసుకోవడం అంతే ముఖ్యమన్నారు. కేంద్ర చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఓటర్ల పేర్లు జాబితా నుంచి అక్రమంగా తొలగింపునకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, తప్పులు ఉండటం లేదా చిరునామా మార్పులు వంటి పొరపాట్లను వెంటనే సవరించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడూతూ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవడం, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. సర్ విధులు నిర్వహించే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ శిబిరంలో తహసీల్దార్లు కర్ర శ్రీనివాస్ రెడ్డి తిమ్మాపూర్, ఇప్ప నరేందర్ గన్నేరువరం, సురేష్ ఇల్లంతకుంట, శ్రీకాంత్ బెజ్జంకి, విజయ్ కుమార్ మానకొండూర్, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణితోపాటు పలువురు ఆర్ఐలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత మండలమే లక్ష్యం

## – తిమ్మాపూర్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు



**తిమ్మాపూర్, జూన్ 22( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నషాముక్త్ భారత్ అభియాన్ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జూన్ 17 నుండి 26 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావంతో యువత,విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దురలవాట్ల బారిన పడకుండా విద్యార్థులను అప్రమత్తం చేయడం, వారిలో నైతిక విలువలను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాలు కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబాలను, సమాజాన్ని సైతం ఛిన్నాభిన్నం చేస్తాయనీ,తిమ్మాపూర్ మండలాన్ని మాదకద్రవ్యాల వినియోగ రహిత మండలంగా మార్చేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలి అని పిలుపునిచ్చారు. ఎలాంటి ఒత్తిడికైనా లోనై తప్పుడు మార్గంలోకి వెళ్లవద్దని, ఏదైనా సమస్య ఉంటే పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మిషన్ వాత్సల్య ప్రతినిధి సాదినేని రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి సుందరగిరి సాయి కిరణ్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



**సుల్తానాబాద్, జూన్ (22 ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాల 13, 14, 15 వార్డులకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని అధికారికంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు చొప్పరి శ్రీను, ఉస్తం లక్ష్మీనారాయణ, ముదిరాజ్ సంఘం కార్యదర్శి కంకణాల సతీష్, కంకణాల శ్రీనివాస్, కలవేణి శంకర్, కంకణాల రాకేష్, బొజ్జ రాజు, బండి రాజు కుమార్, చొప్పరి సంతు, సాయి గార్లతో పాటు సుమారు 25 మంది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ప్రభుత్వ విప్ విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చేరికలు చేసిన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ అబ్బాయి గౌడ్, సిద్ద తిరుపతి, గడాసు మంజూల రవి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**గంభీరావుపేట జూన్ 22 (ప్రజా జ్యోతి)** గంభీరావు పేట మండల కేంద్రంలో సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నాగపురి బాలరాజ్ గౌడ్ మరియు నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆరిగోసలు పెడుతుందని, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయలేదని, ప్రతి పంటకు రైతుబంధు ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు యూరియా అన్లైన్లో కాకుండా నేరుగా అందజేయాలని, రైతులను సన్నవడ్లు మాత్రమే పండించాలని దొడ్డువడ్లు పెడితే కొనేది లేదని కొరివి పెడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులు కాళేశ్వరం జలాలతో వరి సాగు చేసి, దేశంలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధయ దపూ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాల కోసం విత్తన మేళా..

## – రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## – మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు




**కోనరావుపేట: జూన్.22(ప్రజాజ్యోతి)**ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 23 మంగళవారం రోజున కోనరావుపేట మండల కేంద్రంలోని రైతువేదికలో విత్తన మేళా నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఏడు సన్నరకాల నాణ్యమైన వరి విత్తనాలు ఈ మేళాలో అందుబాటులో ఉంటాయని, రైతులు ఒకే వేదికపై వాటిని కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. విత్తనాల ఎంపిక, శాస్త్రీయ సాగు పద్ధతులు, పంట నిర్వహణ తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు ఈ మేళా ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## చనిపోయిన దాసరపు మధునమ్మ కుటుంబానికి గాజుల మహేష్ గౌడ్ ఆర్థిక సాయం



**శంకరపట్నం జూన్ 22 (ప్రజా జ్యోతి)** శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన దాసరపు మధు నమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ పా పార్టీ నాయకుడు గాజుల మహేష్ గౌడ్ పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మధునమ్మ ఇంటికి వెళ్లిన మహేష్ గౌడ్ మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వెంటనే 10 వేల రూపాయల నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ మధునమ్మ మృతి వార్త విని చాలా బాధపడ్డాను డబ్బుతో నష్టం పూడుకోలేకపోయినా, కుటుంబానికి చిన్న భరోసా ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ సాయం చేశాను. పిల్లల చదువు, కుటుంబ అవసరాలకు ఎప్పుడు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటాను అని అన్నారు. మధునమ్మ కుటుంబ సభ్యులు కన్నీటితో మాట్లాడుతూ మా కష్టం చూసి మహేష్ గౌడ్ అన్న స్వయంగా వచ్చి ఆదుకున్నారు. ఆయన సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరట. జన్మంతా మర్చిపోలేం అని కృతజ్ఞతలు తెలిపారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్య, ఉపాధి హక్కులకై పోరాడుదాం...

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 95వ వర్ధంతి..




**సిరిసిల్ల టౌన్ జూన్ 22(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని అన్నారు వారి పోరాట స్ఫూర్తితో నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటం చేసి విద్య ఉపాధి హక్కులను సాధించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారని భగత్ సింగ్ బాటలోనే రాజు గురు సుఖదేవులు పయనించారని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23న భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులను ఉరితీసారని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం నేతి యువత విద్యార్థులు పాటుపడలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, శ్రీరాముల సంజన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ ,కార్యదర్శి రమణ, ఐద్వా కార్యదర్శి విమల ,ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, సతీష్, శివ, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లిమక్త పాఠశాలలో అక్షరాభ్యాసం

- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ
- తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం





**కొనరావుపేట,22(ప్రజాజ్యోతి)**కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం మరియు నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించరూ. ఈ సందర్భంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు, పాఠశాలలో అందుబాటులో ఉన్న వసతులు, విద్యార్థుల విద్యా అవసరాలు, విద్యా ప్రమాణాల పెంపు మరియు పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. గత విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి విద్యా ప్రగతికి కృషి చేయాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి జిన్నా అనూష అనిల్, మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు మరియు ఇతర అవసరాలను గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు విద్యాభ్యాసంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు వినతి



**జమ్మికుంట, జూన్ 22 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన జీవో నెంబర్-42ను ఉల్లంఘిస్తూ విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాధికారి హేమలత కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను సేవా దృక్పథంతో అందించాల్సిన విద్యాసంస్థలు ప్రస్తుతం వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయని ఆరోపించారు. ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ కోర్సులు, ప్రత్యేక కరిక్యులం, వివిధ యాక్టివిటీల పేరుతో తల్లిదండ్రులపై వేలాది రూపాయల అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. జీవో-42లో నిర్దేశించిన నిబంధనలను పట్టించుకోకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తు కంటే ఫీజుల వసూళ్లపైనే విద్యాసంస్థల దృష్టి కేంద్రీకృతమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో, ఉత్తీర్ణత శాతాలను మెరుగుపరచడంలో చూపాల్సిన శ్రద్ధ కనిపించడం లేదన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ఫీజులను పెంచుతూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నప్పటికీ, విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో పెరగడం లేదని విమర్శించారు. గ్రామీణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు పిల్లల విద్య కోసం అప్పులు చేసి ఫీజులు చెల్లించే పరిస్థితి నెలకొందని తెలిపారు. అధిక ఫీజుల వసూళ్ల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నియంత్రణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు గడ్డం సత్యవిష్ణు, వరుణ్, కర్మల, సాయిచరణ్, సాయికుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల పీ హెచ్ సీ ని సందర్శించిన డిప్యూటీ డీఎం హెచ్ ఓ

**తంగళ్ళపల్లి జూన్ 22(ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డియంహెచ్ఓ డాక్టర్ పవిత్ర సందర్శించి కేంద్రంలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న మాతా శిశు సంక్షేమ,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు మరియు ఇతర సేవల పురోగతిని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులు,నివేదికలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటి నిర్వహణపై సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సేవల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్శనలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

**– హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**తంగళ్ళపల్లి, జూన్ -22 (ప్రజా జ్యోతి)** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు. ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు. మెనూ చార్ట్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## 5800 వద్దు 20000 పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలి..

**– భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం...**



**సిరిసిల్ల టౌన్ జూన్ 22 (ప్రజాజ్యోతి):** పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ 5800 వద్దు ఖాళీ ఉన్న 20వేల నోటిఫికేషన్ విడుదల చేయాలని భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో డీజీపీ పోలీస్ శాఖలో 14 వేల పైచిలుకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదికలు పంపామని తెలిపారు. గత నెల రోజుల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ ఉద్యోగాల 5800 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. పోలీసు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది నిరుద్యోగులు నిరాశకు గురయ్యారని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు ఉద్యోగం లక్ష్యంగా ఇంటిని విడిచిపెట్టి కోచింగ్ సెంటర్ లో ప్రిపేర్ అవుతూ వయసు దాటిపోతున్న నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నరాని వారిని నిరాశకు కృషి చేయకుండా పోలీస్ శాఖ తెలిపినటువంటి కాళీ ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. అలాగే జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని, జీవో వల్ల కొన్ని జిల్లాలకే మేలు జరుగుతుందని మిగతా జిల్లాల అభ్యర్థులు నష్టపోతారని అన్నారు. అలాగే వయోపరిమితి ఎస్సైకి 38 సంవత్సరాలుగా కానిస్టేబుల్ కు 36 సంవత్సరాలు సడలింపు ఇవ్వాలని కోరారు. కరోనా టైం నుంచి ఇదే ఉద్యోగుల కోసం కష్టపడుతున్న నిరుద్యోగలకు చివరి అవకాశంగా వారికి వాయస్సు సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతంగా ఎగిసిపడుతాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, మహేష్, మధు, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ బాసరలో సీటు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు కేటీఆర్ రూ.20 వేల ఆర్థిక సహాయం



**ముస్తాబాద్, జూన్ 22 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న బాసర ఐఐటీలో సీటు సాధించి ఉన్నత విద్యకు అడుగులు వేయగా, ఆమెకు పుస్తకాలు మరియు ఇతర విద్యా అవసరాల కోసం భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించారు. లక్ష్మీ ప్రసన్న ఎంఎస్జీ ద్వారా సహాయం కోరిన వెంటనే స్పందించిన కేటీఆర్, పుస్తకాలు మరియు ఇతర అవసరాల నిమిత్తం రూ. 20 వేల మొత్తాన్ని పంపించారు. భవిష్యత్తులో పై చదువులకు కూడా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, అవునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పద్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దాసరి విశ్వనాథం, ముస్తాబాద్ మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కుంబాల మల్లారెడ్డి, పొన్నాల సతీష్, పార్టీ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కేటీఆర్ వెంటనే స్పందించి సహాయం అందించడంతో లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులు, అవునూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొనరావుపేటలో పానీ పూరి బండి పై తనిఖీ



**కొనరావుపేట, జూన్.22(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండల కేంద్రంలోని పానీ పూరి బండిపై అమ్ముతున్న తినుబండరాలను డా, సురేష్ కుమార్, మండల వైద్యాధికారి పరిశీలించి తనిఖీ చేశారు. నాణ్యత లోపించిన వాటిని అమ్మితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అపరిశుభ్ర పరిస్థితుల్లో ఆహార పదార్థాలు విక్రయించవద్దని వ్యాపారులకు సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. ఇందులో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఉప కేంద్రాల స్థలాల పరిశీలన



**తంగళ్ళపల్లి జూన్ 22 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలంలోని పాపయ్యపల్లి మరియు రామన్నపల్లి గ్రామాలలో నిర్మించబోయే విద్యుత్తు ఉపకేంద్రాల స్థలాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ ఇ టి వేణుమాధవ్ పరిశీలించారు రాబోయే సీజన్లో వచ్చే విద్యుత్తు లోడుకు సరిపోయే విధంగా నూతనంగా రెండు నూతన విద్యుత్తు కేంద్రాలు త్వరలో నిర్మిస్తామని వీటి వలన తాడూరు, గోపాలరావుపల్లె, బస్వాపూర్, రామోజీపేట, బాలమల్లుపల్లి మొదలైన విలేజ్ లకు మెరుగైన విద్యుత్తు సరఫరా అవుతుంది అని తెలియజేశారు. ఎస్ ఈ వేణువ మాధవ్, డివిజనల్ ఇంజనీర్ ఎన్ అంజయ్య, ఏ డి ఈ గోపీనాథ్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ స్వాధీనం



**వీణవంక, జూన్ 22 ( ప్రజాజ్యోతి )** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామ బస్ స్టాండ్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఎస్సై వీణవంక ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ట్రాక్టర్ డ్రైవర్, యజమాని గట్టు శ్రీకాంత్ (28), కొండపాక గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ (నెం. టీ ఎస్ 02యు సి 8715), ట్రాలీ (నెం. టీ ఎస్ 02యు సి 8716)లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై హెచ్చరించారు

## పోగొట్టుకున్న .సెల్ఫోన్ను. అప్పగించిన ఎస్సై వెంకటేష్.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన. కనిగంటి రాజ్ కుమార్. సెల్ ఫోను పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సి . ఈ .ఐ. ఆర్.పోర్టల్ ద్వారా పోయిన సెల్ ను గుర్తి ంచి. సోమవారం రోజున బాధి.తు డికి. ఎస్ఐ వెంకటేష్ అప్పగించారు. బాధితుడు ఎస్ఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తపల్లిలో పేకాట స్థావరంపై టాస్క్ఫోర్స్ దాడి

### – నలుగురు అరెస్ట్.. రూ.18,940 నగదు స్వాధీనం



కరీంనగర్ క్రైం,జూన్ 22,ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్ఫోర్స్ పోలీసులు సోమవారం మెరుపు దాడి నిర్వహించి నలుగురు జూదరులను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి రూ.18,940 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ నేతృత్వంలోని బృందం నమ్మదగిన సమాచారంతో కొత్తపల్లి గ్రామంలోని ఓ పేకాట స్థావరంపై దాడి చేసింది.అక్కడ డబ్బులు పణంగా పెట్టి జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుంది.అరెస్టు చేసిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు,మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కొత్తపల్లి పోలీస్ స్టేషన్కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.నగర పరిసర ప్రాంతాల్లో పేకాట,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని,ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## శ్రీ చైతన్యలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం



చొప్పదండి, జూన్ 22 (ప్రజా జ్యోతి): చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో యాంటీ డ్రగ్స్ అవర్ నెస్ వీక్ లో భాగంగా సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద మాదక ద్రవ్యాల కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ రెడ్డి, కరస్పాండెంట్ రత్నాకర్, ప్రిన్సిపల్ వెంకటరమణ, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం దిశగా కరీంనగర్ పోలీసుల అడుగులు



కరీంనగర్ క్రైం,జూన్ 22,ప్రజాజ్యోతి: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ కార్యక్రమాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు.సీపీ కార్యాలయంలో అవగాహన పోస్టర్లను విడుదల చేసి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వారం రోజుల పాటు పాఠశాలలు,కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సులు,డ్రగ్స్కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ,డ్రగ్-ఫ్రీ క్యాంపస్ డిక్లరేషన్ కార్యక్రమాలు, కమ్యూనిటీ విజిలెన్స్ కమిటీల ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనుమానాస్పద మాదకద్రవ్యాల కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



తంగళ్ళపల్లి జూన్ 22 (ప్రజా జ్యోతి) అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండెపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. నాగేశ్వరరావు, తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. ఉపేంద్ర చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ కె. నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఎస్ఐ ఎం. ఉపేంద్ర చారి మాట్లాడుతూ,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్కు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకున్నారు. డ్రగ్స్కు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అందే సురేష్కు కాంగ్రెస్ బాధ్యతలు



చిగురుమామిడి/ జూన్ 22, ప్రజా జ్యోతి. చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా అందే సురేష్ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ప్రకటించారు. పార్టీ పట్ల సురేష్ చూపుతున్న నిబద్ధత, కార్యకర్తలను కలుపుకొనిపోయే స్వభావం, సంస్థాగత పటిష్టతలో ఆయన పోషిస్తున్న పాత్రను గుర్తించిన అధిష్ఠానం ఈ కీలక బాధ్యతలను ఆయనకు అప్పగించింది.తన నియామకంపై స్పందించిన నూతన అధ్యక్షుడు అందే సురేష్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మరియు మండల స్థాయి సీనియర్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ....పార్టీ అధిష్ఠానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని స్పష్టం చేశారు.సురేష్ నియామకంపై మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.ఆయన నియామకం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతుందని స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు.

# దొంగలు దొంగలు కలిసి దాన్యాన్ని దోసుకున్న సిబ్బంది



**వేములవాడ,జూన్,22:ప్రజాజ్యోతి.** నకిలీ ట్రక్ చిట్టీలు సృష్టించి ప్రభుత్వ ధాన్యాన్ని మళ్లించి రూ. 91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం.
రూ. 91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్.
రూ. 14.16 లక్షల నగదు స్వాధీనం -- రూ. 46.21 లక్షలు బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్.
సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ. జిల్లాలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ ట్రక్ చిట్లు సృష్టించి, సుమారు 91 లక్షల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన సిరిసిల్ల టౌన్ పోలీసులు. సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాంలో మేనేజర్గా పనిచేస్తున్న కరీంనగర్ కి చెందిన ఉత్కం విజయ్ (ఏ1), అతనితో పనిచేస్తున్న వేములవాడ రూరల్ అచ్చనపల్లి గ్రామానికి చెందిన వాసాల గణేష్ (ఏ5) కలిసి ఐకేపీ కేంద్రాల నుంచి ధాన్యం వచ్చినట్లు నకిలీ ట్రక్ షీట్లు తయారు చేశారు. ఈ మోసం లో భాగంగా రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్చార్జ్ గడ్డం స్వామి (ఏ3) రెండు లారీలకు నకిలీ ట్రక్ చీటీలు జారీ చేయగా, వాటిని ఉత్కం విజయ్ సివిల్ సప్లై వెబ్సైట్లో అప్లోడ్ చేయగా అనంతరం నిధులను నిందితులు పంచుకున్నారు. అదేవిధంగా, డీఎంఓ కార్యాలయంలో మండల స్థాయి కో-ఆర్డినేటర్గా పనిచేస్తున్న కమ్మరి రాజశేఖర్ (ఏ2), బద్దెనపల్లి పీఏసీఎస్ కేంద్రం ఇన్చార్జ్ గాజుల నవీన్ (ఏ6)తో కలిసి ఒక లారీ ధాన్యానికి నకిలీ ట్రక్ చీటీ రూపొందించి ఉత్కం విజయ్కు అందించారు. అతను దానిని సివిల్ సప్లై వెబ్సైట్లో అప్లోడ్ చేయగా, రాజశేఖర్ ఆమోదం తెలిపాడు. విడుదలైన నిధులను ముగ్గురు పంచుకున్నారు. ఇంకా, వివిధ ఐకేపీ కేంద్రాల నుంచి అపారెల్ పార్క్ గోదాంకు వచ్చిన 10 లారీల ధాన్యాన్ని గోదాంలో దించకుండా, ఆన్లైన్లో మాత్రం దించినట్లు నమోదు చేశారు. అనంతరం ఆ ధాన్యాన్ని వేములవాడకు చెందిన చెపూరి మధుకర్ (ఏ4)కు అప్పగించగా, అతను సిద్ధిపేటకు చెందిన కమిషన్ ఏజెంట్ చిటుకుల శ్రీకాంత్ (ఏ7) ద్వారా వివిధ రైస్ మిల్లులకు విక్రయించి వచ్చిన మొత్తాన్ని పరస్పరం పంచుకున్నారు. పై మోసాలను గుర్తించిన జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్. నరసింహ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి డిఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా దర్యాప్తులో భాగంగా సుమారు రూ. 91 లక్షల ప్రభుత్వ నిధులను అక్రమంగా మళ్లించినట్లు విచారణలో తేలింది. నిందుతులైన నిందితులు ఏ1 ఉత్కం విజయ్, ఏ2 కమ్మరి రాజశేఖర్, ఏ4 చెపూరి మధుకర్, ఏ5 వాసాల గణేష్, ఏ6 గాజుల నవీన్లను ఈరోజు అరెస్ట్ చేసి నిందితుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, సంబంధిత పత్రాలు, రూ. 14,16,800 నగదు స్వాధీనం చేసుకోగా, రూ. 46,21,358 మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.

**స్వాధీనం/ఫ్రీజ్ చేసిన మొత్తాలు:**

1. ఉత్కం విజయ్ వద్ద నుంచి రూ. 2,85,400 నగదు స్వాధీనం, ఖాతాలోని రూ. 37,65,358 ఫ్రీజ్. 2. వాసాల గణేష్ వద్ద నుంచి రూ. 9,81,400 నగదు స్వాధీనం, అతని ఖాతాలో రూ. 4,68,555 మరియు అతని 3. భార్య వాసాల సునీత ఖాతాలో రూ. 8,67,711 ఫ్రీజ్. 3. కమ్మరి రాజశేఖర్ వద్ద నుంచి రూ. 1,50,000 నగదు స్వాధీనం.

**నిందుతుల వివరాలు..**

ఏ 1. ఉతకం విజయ్ , తండ్రి రాజమల్లయ్య , ఏజ్ : 36 ఇయర్స్ క్యాస్ట్ : గౌడ్ , ఆర్ /ఓ విద్యానగర్ , కరీంనగర్ టౌన్ . ఏ 2. ఆర్. కమ్మరి రాజశేఖర్ తండ్రి నర్సయ్య ఏజ్ : 36 ఇయర్స్ వృత్తి. మండలం లెవెల్ కో- ఆర్డినేటర్ , డీ. ఏం. ఓ క్యాస్ట్ : మాల ఆర్. ఓ. బి వై నగర్ , సిరిసిల్ల టౌన్. ఏ 3. గడ్డం స్వామీ ఏ 4. చేపూరి మధు ఏ మధుకర్ తండ్రి ప్రసాద్ ఏజ్ : 40 ఇయర్స్ వృత్తి ఓనర్ అఫ్ మల్లికార్జున రైస్ మిల్లు క్యాస్ట్ : వైశ్య =/శీ సాయినగర్ వేములవాడ టౌన్ . ఏ 5. వాసల గణేష్ తండ్రి గంగయ్య ఏజ్ : 40 ఇయర్స్ క్యాస్ట్ : పద్మశాలి వృత్తి సూపెర్వైసర్ ఇన్ ఎ స్ డబ్ల్యూ సి , గోడౌన్ , అపారల్ పార్క్ , పెద్దూర్ సిరిసిల్ల ఆర్ /ఓ అచ్చన్నపల్లి విలేజ్ వేములవాడ రూరల్ .
ఏ 6. గాజుల నవీన్ తండ్రి లక్ష్మాన్ ఏజ్ : 31 ఇయర్స్ క్యాస్ట్ : పద్మశాలి వృత్తి : ఇన్ ఛార్జ్ అఫ్ పాక్స్ దీ్ఘఽఽవఱఖజూఖశ్రీశ్రీఱ విలేజ్ ఆర్ /ఓ పద్మనగర్ , తంగళ్లపల్లి విలేజ్ అండ్ మండలం . ఏ 7. చిట్టుకుల శ్రీకాంత్ తండ్రి భూమయ్య ఏజ్ : 45 ఇయర్స్ క్యాస్ట్ : వైశ్య వృత్తి : బిజినెస్ ఆర్ /ఓ మోహినిపుర స్ట్రీట్ సిద్దిపేట టౌన్ . ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ పత్రాలు సృష్టించి, ధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎస్సారెస్పీ కాల్వ లైనింగ్ పరిశీలించిన అధికారులు



**ధర్మారం,జూన్ 22(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో ఎస్సారెస్పీ డీ-83-13ఎల్ సీసీ కాల్వ లైనింగ్ను ధ్వంసం చేసి ఆక్రమణకు పాల్పడ్డారంటూ గ్రామానికి చెందిన దాడి సదయ్య, ముత్యాల చంద్రశేఖర్ ఇటీవల పెద్దపల్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదుపై స్పందించిన నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి కాల్వ పరిస్థితిని పరిశీలించారు. ఎస్సారెస్పీ డీఈ అంజయ్య, ఏఈ శేఖర్ ఆధ్వర్యంలో అధికారులు దొంగతుర్తి గ్రామ శివారులోని డీ-83-13ఎల్ కాల్వ లైనింగ్ను క్షుణ్ణంగా పరిశీలించారు. కాల్వకు సంబంధించిన పాత రికార్డులు, ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి స్థానిక రైతులు, గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కాల్వ లైనింగ్ కొంత భాగం కాలక్రమేణా కూలిపోవడం వల్ల కాల్వ సరిహద్దులు స్పష్టంగా కనిపించకుండా పోయాయని తెలిపారు. దీంతో కాల్వకు ఆనుకుని ఉన్న కొంత భూమి ముదాం శ్రవణ్ కుమార్ వ్యవసాయ భూమిలో కలిసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు వెల్లడించారు. అయితే పూర్తి వివరాలు రికార్డుల పరిశీలన అనంతరం మాత్రమే స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. గ్రామస్తులు కాల్వ ఆక్రమణపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ పరిశీలన సందర్భంగా పలువురు రైతులు, గ్రామస్తులు, నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కాల్వ భూముల పరిరక్షణతో పాటు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 2కె రన్ విజయవంతం చేయాలి

**చొప్పదండి, జూన్ 22 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో బుధవారం ఉదయం 7 గంటలకు గుమ్లాపూర్ క్రాస్ రోడ్ నుండి వివేకానంద విగ్రహం వరకు 2కె రన్ ఉంటుందని తాహసిల్దార్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి



**కోనరావుపేట, జూన్.22(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ వినియోగం వల్ల జరుగుతున్న నేరాలపై మరియు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాల గురించి ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎవరైనా చుట్టుప్రక్కల డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలా తెలిపిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కనకయ్య చేతుల మీదుగా పుస్తకాల పంపిణీ

### అంగన్వాడీల్లో అన్నప్రాసన, యూనిఫామ్‌ల పంపిణీ



**ధర్మారం,జూన్ 22(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, అల్పాహారం అందిస్తున్నారని తెలిపారు. ఒత్తిడిలేని ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోతె కావ్య-వెంకటస్వామి, వార్డు సభ్యులు జెంగిలి గట్టుస్వామి, తోడేటి సాగర్, ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థప్రజావాణి కి 20 దరఖాస్తులు



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 22(ప్రజా జ్యోతి):-కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో సోమవారం రోజు ప్రజల సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల నుండి వచ్చిన ప్రజల నుండి వినతి పత్రాలను, దరఖాస్తులను స్వీకరించారు. వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 20 ధరఖాస్తులలో ఇంజనీరింగ్ 4,టౌన్ ప్లానింగ్ 8, రెవెన్యూ 3, సానిటేషన్4, ఇందిరమ్మ 1 చొప్పున రావడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసోకోవాలన్నారు. సెక్షన్ల వారిగా దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ అయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మోహియోద్దిన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, డీసిపి బషీర్, డీఈ లచ్చిరెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ దుర్గప్రసాద్ రెడ్డి, ఏసిపిలు వేణు, శ్రీధర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబానికి గాజుల మహేష్ గౌడ్ ఆర్థిక సాయం,



శంకరపట్నం జూన్ 22 (ప్రజా జ్యోతి) శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన దాసరపు కొమురమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ పా పార్టీ నాయకుడు గాజుల మహేష్ గౌడ్ పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇంటికి వెళ్లిన మహేష్ గౌడ్ మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వెంటనే 10 వేల రూపాయల నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ మధునమ్మ మృతి వార్త విని చాలా బాధపడ్డాను డబ్బుతో నష్టం పూడుకోలేకపోయినా, కుటుంబానికి చిన్న భరోసా ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ సాయం చేశాను. పిల్లల చదువు, కుటుంబ అవసరాలకు ఎప్పుడు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటాను అని అన్నారూ కుటుంబ సభ్యులు కన్నీటితో మాట్లాడుతూ మా కష్టం చూసి మహేష్ గౌడ్ అన్న స్వయంగా వచ్చి ఆదుకున్నారు. ఆయన సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరట. జన్మంతా మర్చిపోలేం అని కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

### – మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



కొనరావుపేట, జూన్.22(ప్రజాజ్యోతి) ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నీరటి సురేష్ కుమారుడు శ్రేయాన్స్, నీరటి కిషన్ కుమార్తె సమన్విక, లను ప్రైమరీ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు. మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయుల బోధనతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు రమ్యశ్రీ, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, వార్డు సభ్యులు బుర్ర రమేష్ గౌడ్, నీరటి వంశీ మరియు అలవాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలపై నగరపాలక సంస్థ చర్యలు.



కరింనగర్ కార్పొరేషన్, జూన్ 22(ప్రజా జ్యోతి ): – నగరంలో పాదచారుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణే ధ్యేయంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఫుట్ పాత్ ఆక్రమణల పై ప్రత్యేక చర్యలు చేపట్టింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని ప్రధాన కూడళ్లలో భారీ ఎత్తున ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగించారు. టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ పోలీస్, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఫుట్ పాత్ లు, రోడ్ల పైకి వచ్చిన వ్యాపార దుకాణాలను వాటి బోర్డులను, తాత్కాలిక షెడ్లను, వ్యాపార సామగ్రిని తొలగించారు. నగరపాలక సంస్థ కార్యాలయం నుండి వెంకటేశ్వర టెంపుల్ రోడ్డు తో పాటు ? మరవీరుల స్థూపం నుండి టవర్ సర్కిల్ మీదుగా రాజీవ్ చౌక్ తదితర టవర్ సర్కిల్ ప్రాంతం మొత్తం డ్రైవ్ చేపట్టి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఫుట్ పాత్ లు కేవలం పాదచారులు నడవడానికి మాత్రమేనని, వాటిని ఆక్రమించి వ్యాపారాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వ్యాపారులు తరుచుగా ఫుట్ పాత్ లను ఆక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యాపారం చేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీస్కుంటామన్నారు. ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ ను నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏసీపి వేణ ు, శ్రీధర్, ట్రాఫిక్ పోలీస్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కరీంనగర్ క్రైం,జూన్ 22,ప్రజాజ్యోతి:కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వావిలాలపల్లిలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి 10 మందిని అరెస్టు చేశారు. త్రీ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఉన్నతాధికారుల అనుమతితో చేపట్టిన ఈ దాడిలో జూదం ఆడుతున్న వారిని పట్టుకుని నగదు,మొబైల్ ఫోన్లు,పేకాట పత్తాలను స్వాధీనం చేసుకున్నారు,వావిలాలపల్లిలో కొందరు వ్యక్తులు మూడు పత్తాల (3-కార్డ్) జూదం నిర్వహిస్తూ నగదు పందాలు కాస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో త్రీ టౌన్ పోలీసులు ప్రత్యేక బృందంతో అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. దాడి సమయంలో కోటగిరి భూమ గౌడ్,కట్ట రమేష్,కాశెట్టి రమేష్,పుదారి గంగారెడ్డి, బుద్దుల రవీందర్,పర్ష మల్లేశం డబ్బు తిరుపతి రెడ్డి, ఏనుగుల రాయమల్లు,దొంతుల సురేష్, దండేవేని తిరుపతి అనే 10 మంది జూదం ఆడుతూ పట్టుబడ్డారు. అయితే జంగిలి సాగర్, సుధాకర్ అనే మరో ఇద్దరు వ్యక్తులు పోలీసుల రాకను గమనించి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దాడిలో భాగంగా నిందితుల వద్ద నుంచి రూ. 11,470 నగదు, 09 మొబైల్ ఫోన్లు, 52 పేకాట పత్తాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, స్వాధీనం చేసుకున్న వస్తువులను కేసు ఆస్తిగా నమోదు చేశారు. నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల్ తెలిపారు. జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు సమాజంలో అనేక సమస్యలకు దారితీస్తాయని, ప్రజలు వాటికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎక్కడైనా జూదం, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# గ్రామస్థాయిలో ఉద్యమ బలోపేతానికి కార్యాచరణ

**– జగిత్యాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సమావేశం..**

**– రూరల్ మండల ఇన్‌చార్జిగా మారంపల్లి విజయ కుమార్**



**జగిత్యాల రూరల్ జూన్22(ప్రజాజ్యోతి)** జగిత్యాల పట్టణంలోని మాదిగ సంఘ భవన్‌లో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు చేపట్టిన "గో టు విలేజ్" 40 రోజుల కార్యాచరణను నూటికి నూరు శాతం విజయవంతం చేయాలనే లక్ష్యంతో సమావేశంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు నియమితులైన నియోజకవర్గ, మండల కోఆర్డినేటర్లు, ఇన్‌చార్జిలు గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలు, నిర్వహించిన సమావేశాలు, పురోగతి, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించని వారి పనితీరుపై నాయకులు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రూరల్ మండల ఇన్‌చార్జిగా మారంపల్లి విజయ కుమార్ ను నియమించారు. వారికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, బొల్లె అనిల్, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి నక్క సతీష్, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి పోడేటి సునీల్, మీసాల సాయిలు, దులూరి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**బీర్‌పూర్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** బీర్‌పూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు దగ్గుల వీరేశం ఆధ్వర్యంలో పలువురు ఉపసర్పంచులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఉపసర్పంచుల చెక్ పవర్ రద్దు అవుతుందనే అసత్య ప్రచారాలను ప్రభుత్వం ఖండించాలని, ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడి స్పష్టత వచ్చేలా చూడాలని వారు కోరారు. అలాగే గ్రామ పంచాయతీల్లో సేవలందిస్తున్న ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు గౌరవ వేతనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపసర్పంచుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు దగ్గుల వీరేశం, ఉపాధ్యక్షులు నారపాక రమేష్ ప్రధాన కార్యదర్శి తరాళ్ల మల్లేశం, కోశాధికారి జక్కుల నాగరాజ్ సలహాదారు శీలం లింగన్న మండల కార్యవర్గ సభ్యులు ఎనగంటి జితేందర్ ఎనగంటి రమేష్, సంగ గంగన్న, చిక్రం అంజన్న,పట్టం స్వర్ణలత-రమేష్,బత్తుల పద్మ-రాజేష్, సీతారాం మహేష్, మల్లేశం, మరియు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ మండల రైతువేదికల్లో నేడు 'విత్తన మేళా'.. సన్నద్ధమైన వ్యవసాయ శాఖ!

**బీర్‌పూర్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** రాబోయే వానాకాలం సాగును దృష్టిలో ఉంచుకొని రైతులకు విత్తనాలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా బీర్‌పూర్ మండలంలో నేడు మంగళవారం ప్రతిష్టాత్మకంగా "విత్తన మేళా" నిర్వహించనున్నారు. మండలంలోని కండ్లపల్లి, కోల్వాయి క్లస్టర్ రైతువేదికలలో ఈ మేళా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విత్తన మేళాలో వానాకాలం సాగుకు అనువైన, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న వివిధ రకాల వరి విత్తనాలు, కందులు, పెసర్లు మరియు నానో యూరియాను రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. విత్తన మేళా ఏర్పాట్లలో భాగంగా సోమవారం మండలంలోని విత్తన డీలర్లతో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లందరూ తమ వద్ద ఉన్న నాణ్యమైన వరి, కందులు, పెసర్లు మరియు ఇతర విత్తనాల స్టాకును రేపటి మేళాలో రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తనాలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అయ్యోరి వినోద్, వద్లూరి శిరీష మరియు బీర్‌పూర్ మండల విత్తన డీలర్లు పాల్గొన్నారు. మండలంలోని రైతాంగం అంతా నేడు జరిగే ఈ విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



# స్కాలర్ షిప్ అందజేత



**గొల్లపల్లి జూన్ 22 (ప్రజాజ్యోతి)** గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో సోమవారం రోజున ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థంగా ఎడమల భోజేందర్ రెడ్డి పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించి చిగ్ర వైష్ణవికి 15 వేల రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన బండారు కీర్తి కి 10 వేల రూపాయలు అలాగే తృతీయ స్థానం సాధించిన రంగు రసజ్ఞ గారికి 5వేల రూపాయలు ప్రోత్సాహకంగా అందించడం జరిగింది అలాగే ఈ విద్యాసంవత్సరం కూడా స్కాలర్షిప్ ను యథావిధిగా కొనసాగిస్తాం అని భోజేందర్ రెడ్డి తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు అవారి చందు శంకర్ రావు పెట్ ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి గోలి రమేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి కళ్యం కిషోర్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు అలాగే మల్లన్నపేట్ హై స్కూల్ లో ప్రథమ స్థానం సాధించిన పడాల అక్షయ కి 10 వేల రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన మామిడిపెల్లి సాహిత్య కి ఐదు వేల రూపాయల పారితోషికం ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఎడమల భోజేందర్ రెడ్డి మల్లన్నపేట్ గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మీ మల్లారెడ్డి శంకర్ రావు పెట్ సర్పంచ్ గోలి గంగారెడ్డి వెంగళాపూర్ సర్పంచ్ రాంరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది

# రైతు వేదికల్లో విత్తన మేళా

**– 23 నుంచి 30 వరకు నిర్వహణ**

బుగ్గారం, జూన్ 22(ప్రజాజ్యోతి ): రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడం లక్ష్యంగా బుగ్గారం మండలంలోని రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బుగ్గారం, శకల్ల రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మేళాలో ప్రభుత్వం సాగుకు సూచించిన బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎం--1638, కేఎన్ఎం--7715, డబ్ల్యుజీఎల్--44 తదితర వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా కందులు, పెసర్లు, మినుములు, వివిధ కూరగాయల విత్తనాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల విత్తనాల ప్రదర్శన, విక్రయాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు

## రైతులకు ఉపయోగకరంగా విత్తన మేళా



**కథలాపూర్, జూన్ 22 (ప్రజాజ్యోతి):** కథలాపూర్ రైతువేదికలో మండల వ్యవ సాయ అధికారిణి యోగిత ఆధ్వర్యంలో సోమవారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. మంగళవారం జరుగబోయే రైతునేస్తం కార్యక్ర మంలో భాగంగా కథలాపూర్, అంబారిపేట రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ కంపెనీల విత్తనాలతో పాటు నానో డీఏపీ, నానో యూరియాను రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ బృందం డీలర్లతో సమీక్ష నిర్వహించి లైసెన్సులు, బిల్ బుక్స్, ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించింది. వ్యవసాయ ఇన్‌పుట్ల విక్రయాల్లో నిబంధనలు పాటించాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పోలీసులు, డీలర్లు, ఏఈఓలు ఉన్నారు.

## జెడ్పీహెచ్ఎస్‌లో సర్పంచ్ సందడి..

**– విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**

**– విద్యార్థుల సమస్యలపై సర్పంచ్ ఆరా**



**కథలాపూర్, జూన్ 22(ప్రజాజ్యోతి):** మండలంలోని సిరికొండ గ్రామ సర్పంచ్ ముదాం రవి, గ్రామ కార్యదర్శి సౌజన్యతో కలిసి స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్లను సందర్శించి వాటి నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్, వారికి అందుతున్న భోజనం నాణ్యత, పాఠశాలలోని సౌకర్యాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన భోజనం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా గ్రామ పంచాయతీ తరఫున చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ముదాం రవి తెలిపారు. పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులు, సిబ్బందితో కూడా ఆయన చర్చించారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఆదర్శంగా నిలిచిన భీమారం సర్పంచ్ కుటుంబం.



**భీమారం, జూన్ 22, ప్రజా జ్యోతి.** ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించేలా భీమారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భీమారం సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి--సంజీవ్ దంపతులు తమ కుమారుడికి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయించారు. మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థకు మద్దతుగా నిలిచిన ఈ నిర్ణయం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కుటుంబాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర పరమేష్, వార్డ్ సభ్యులు చిలివేరి వెంకటేష్, చిలివేరి లత, చెక్కపల్లి పుష్పలత, ఏలేటి లక్ష్మి, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్ గంగారెడ్డి!

**జగిత్యాల రూరల్ జూన్22 (ప్రజజ్యోతి)** తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం స్థానిక సర్పంచ్ బోలిశెట్టి గంగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల సరసన కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించడంతో పాటు విద్యార్థులకు అందుతున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కంప్యూటర్ విజ్ఞానం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని, అలాగే విద్యార్థుల శారీరక వికాసానికి ఆటల కొరకు పెద్ద మైదానం



(గ్రౌండ్) తో పాటు అన్ని రకాల వసతులు మన పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలను తాటిపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సర్పంచ్ మరియు ఉపాధ్యాయ బృందం పిలుపునిచ్చారు.

# అత్తను వేధిస్తున్న కోడళ్లు.. న్యాయం కోరిన వృద్ధురాలు.



**జగిత్యాల, జూన్ 22, ప్రజా జ్యోతి.** జగిత్యాల పట్టణానికి చెందిన కేసెట్టి అనసూర్య (85) అనే వితంతు వృద్ధురాలు తన కోడళ్ల వేధింపులపై అధికారులను ఆశ్రయించింది. తనను, మతిస్థిమితం లేని అవివాహిత కూతురిని పెద్ద కోడలు, చిన్న కోడలు తరచూ కొడుతూ చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించింది. అలాగే పెద్ద కుమారుడు రాజేందర్ తన పోషణ, వైద్య ఖర్చులకు ఎలాంటి సహాయం చేయడం లేదని వాపోయింది. ఈ మేరకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సహకారంతో సోమవారం ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే. వసంతకు ఫిర్యాదు చేయగా, అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అనసూర్య తన ఆవేదనను కన్నీటి పర్యంతమై వివరించింది. తన భర్త 20 ఏళ్ల క్రితమే మరణించారని, విద్యానగర్‌లో నిర్మించిన ఆరు గదుల ఇల్లులో ఇద్దరు కుమారులకు చెరో రెండు గదులు ఇచ్చి, తాను తన వికలాంగురాలైన అవివాహిత కూతురితో మిగతా రెండు గదుల్లో నివసిస్తున్నట్లు తెలిపింది. అయితే చిన్న కోడలు బలవంతంగా ఒక గదిని స్వాధీనం చేసుకుని కిరాణా దుకాణం నిర్వహిస్తోందని, ఖాళీ చేయమంటే దాడి చేసి వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించింది. అదేవిధంగా పెద్ద కోడలు మరుగుదొడ్డి, బాత్‌రూమ్‌లను తాళం వేసి తమకు వినియోగించకుండా అడ్డుకుంటోందని, ప్రశ్నిస్తే దౌర్జన్యానికి దిగుతోందని వృద్ధురాలు తెలిపింది. తనకు చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు, పెద్ద కుమారుడు మరియు చిన్న కోడలు నుంచి నెలకు రూ. 10 వేల పోషణ, వైద్య ఖర్చుల కోసం ఇప్పించాలని ఆర్డీవోకు, జగిత్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాశ్ రావు, ప్రతినిధులు ఎం. డి. యాకుబ్, గౌరిశెట్టి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో జర్నలిస్టుల వినతి

**మెట్ పల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి:** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) పక్షాన సోమవారం ప్రజావాణిలో రెవెన్యూ డివిజన్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ డివిజన్ అధికారి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని పట్టణం లోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదేశించాలనీ డిఈవో రాము వినతి పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారన్నారు. జర్నలిస్టు వృత్తినే సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్,



అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.